# సూర్య
నేటి దినపత్రిక
18వ
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,4 ఏప్రిల్ 2025 8 పేజీలు


# గృహ నిర్మాణాల బిల్లులు చెల్లించాలి

## జగనన్న కాలనీలపై సమగ్ర దర్యాప్తు జరపాలి



**అమరావతి/టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో గురువారం రాష్ట్ర గృహనిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథిని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి కలిసి గృహనిర్మాణ బిల్లుల గురించి వివరించారు.గతంలో టిడిపి ప్రభుత్వంలో మంజూరు చేసి నిర్మాణం పూర్తయిన గృహాలకు వైసిపి ప్రభుత్వం రాగానే బిల్లులు ఆపేసిందని వివరించారు. అందు వలన చాలామంది పేదలు ఇబ్బందులు పడుతున్నారని,ఆ బిల్లులన్ని ఒకే విడతలో మంజూరు చేసి పేదలకు అండగా నిలబడాలని కొండపల్లి రవి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా వైసిపి ప్రభుత్వం జగనన్న ఇళ్ళ పేరుతో అనర్హులకు ఇళ్లు మంజూరు చేసిందని, వాటిలో చాలా ఇళ్ళు దళారుల చేతులమీదుగా క్రయ,విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు. జగనన్న ఇళ్ళ కాలనీల అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని వినతిపత్రం సమర్పించారు.

## బిసి రుణాల అర్హుల జాబితా వెంటనే

# బ్యాంకులకు పంపాలి

**- ఎంపిడిఓలకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశం**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో స్వయం ఉపాధి పథకాల ఏర్పాటుకు రుణాల కోసం వెనుకబడిన తరగతులు,ఆర్థికంగా వెనుకబడిన తరగతులు,కాపు కార్పొరేషన్ ద్వారా యువత చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితాను రుణాల మంజూరు కోసం వెంటనే బ్యాంకులకు పంపాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఎంపిడిఓలను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి గురువారం ఎంపిడిఓలతో టెలీ కాన్ఫరెన్స్‌ద్వారాకలెక్టర్‌సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వయం ఉపాధి పథకాల నిమిత్తం వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన వారు,కాపు కార్పొరేషన్, తదితర పథకాల ద్వారా జిల్లాలో 30 వేల 436 మంది యువత మార్చి,25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. అందిన దరఖాస్తులను బ్యాంకర్లతో కలిసి పరిశీలించి, జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు అర్హులైన వారి జాబితాను వెంటనే బ్యాంకర్లకు పంపి రుణాలు మంజూరయ్యేలా చూడాలని కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు.

బ్యాంకర్ల నుండి వెంటనే రుణాలు మంజూరుకు చర్యలు తీసుకుని,స్వయం ఉపాధి యూనిట్లను లబ్ధిదారులు ఏర్పాటుచేసుకునేలా వారికి అవసరమైన సహాయ సహకారాలను అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రుణాల మంజూరులో బ్యాంకర్ల నుండి ఏమైనా సమస్య ఏర్పడితే వెంటనే ఎల్డిఎమ్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవా లని కలెక్టర్ ఎంపిడిఓలను, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బిసి.కార్పొరేషన్ ఈడీ పుష్పలత, జిల్లావెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి నాగరాణి, డిపిఓ అనురాధ,ఎల్డిఎమ్ నీలాద్రి, ప్రభృతులు పాల్గొన్నారు.





## తిరుపతి - పళని ఆర్టీసీ బస్సు

# ప్రారంభించిన డిప్యూటీ సిఎం

**- హాజరైన మంత్రి రాంప్రసాద్ రెడ్డి,రెడ్డి అప్పల నాయుడు**

**మంగళగిరి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** తిరుపతి–పళని ఆధ్యాత్మిక క్షేత్రాల మధ్య ఆంధ్రప్రదేశ్ నుంచి నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం ప్రారంభించారు. మంగళగిరి క్యాంపు కార్యాలయంలో వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి నూతన బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులోకల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఈ ఏడాది ఫిబ్రవరిలో తమిళనాడులో షష్ట షణ్ముఖ యాత్ర చేపట్టాను. యాత్రలో భాగంగా పళని కొండపై వెలసిన సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్నాను. ఈ సందర్భంగా అక్కడిభక్తులు పళని నుంచి తిరుపతికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తోందని, రెండు, మూడు బస్సులు మారాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ మేరకు తమిళనాడు స్టేట్ కందన్ ఛారిటబుల్ ట్రస్ట్, పళని టౌన్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు బాలాజీ, సుబ్రహ్మణ్యం వినతి పత్రం అందించారు. వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా ఆమురగన్ ఆశీస్సులతో అర గంటలోనే అనుమతి లభించింది. 505 కిలో మీటర్లు 680 రూపాయలు

- తరువాయి 2లో..

# నరసాపురం లేస్‌కు పూర్వవైభం

**- తీసుకువచ్చే లక్ష్యంతో కృషి : జిల్లా కలెక్టర్ నాగరాణి**



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** నరసాపురం మండలం రుస్తుంబాద లేస్ పార్కును గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అకస్మిక సందర్శించారు.తొలుత లేసు అల్లికదారులతో మాట్లాడుతూ నిత్య వినియోగం, బహుమతిగా ఇచ్చేందుకు అనుకూలంగా ఉన్న లేసు ఉత్పత్తులను తయారుచేసి మార్కెటింగ్ను పెంచుకోవాలని సూచించారు. ప్రతి ఇంట్లోనూ లేసు అల్లికను తెచ్చి పెట్టుకునే అంత నైపుణ్యతను చూపించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నరసాపురం లేసుకు వంద సంవత్సరాల చరిత్ర ఉందని, ఆనాటి నుండి డొమెస్టిక్ మార్కెటింగ్ బాగా ఉండేదని

- తరువాయి 2లో..

# నలుగురు నకిలీ పోలీసు ముఠా సభ్యుల అరెస్టు

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మాంద్రు డేవిడ్,పావులవారిగూడెం గ్రామం, ద్వారకాతిరుమల మండలం ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసులు నకిలీ పోలీసు ముఠాను అరెస్ట్ చేశారు.ముద్దాయిలు బుంగా ప్రశాంత్ కుమార్, పూళ్ళ గ్రామం, భీమడోలు మండలం. పెరికె సురేంద్ర కుమార్ పూళ్ళ గ్రామం, భీమడోలు మండలం, గొల్లా సురేష్ కుమార్ ఉంగుటూరు గ్రామం,కోరపాటి రోహిత్ పూళ్ళ గ్రామం, భీమడోలు మండలం అనే నిందితులను అరెస్టు చేశారు. వివరాలను గురువారం అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.సూర్యచంద్రరావు,డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్,భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యు.జె.విల్సన్, ద్వారకాతిరుమల ఎస్ ఐ టి.సుదీర్ విలేకర్లకు వివరాలు వెల్లడించారు. ద్వారకాతిరుమలలో ఫిర్యాది లక్ష్మి నగర్ హైవే ప్రక్కనే టీ కొట్టు నడుపుకుని జీవిస్తుండగా,ఏ 1 ముద్దాయి పోలిస్ యూనిఫాం ధరించినట్లు, ఏ 2 ముద్దాయి లాఠీ పట్టుకున్నట్లు పై ముద్దాయిలు నలుగురు ఈనెల 1వతేది రాత్రి 11.30 గంటల సమయములో ఒక కారులోటీకొట్టు వద్దకు వెళ్ళి తామంతా పోలీసులమని,రాత్రిసమయములో షాపు ఎందుకుతెరిచి ఉంచావని బెదిరించారు. కేసు పెట్టి జైలులో వేసి కొట్టి చంపేస్తామని 1000 రూపాయలు ఇస్తే వదిలేస్తామని బెదిరించగా, ఫిర్యాది భయంతో డబ్బులు ఇచ్చినట్లు, చుట్టు ప్రక్కల వాళ్ళు,హైవే పెట్రోలింగ్ పోలీసులు రావటంతో ముద్దాయిలు కారులో పారిపోయినట్లు ఇచ్చిన పిర్యాదు మేరకు పై కేసు నమోదు చేశారు.కసును సవాలుగా తీసుకున్న పోలీసువారు ఏలూరు



జిల్లాఎస్పి కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల ప్రకారం,అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.సూర్యచంద్రరావుపర్యవేక్షణలో, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో, భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యు.జె. విల్సన్, ద్వారకాతిరుమల ఎస్ఐ టి.సుదీర్,వారి సిబ్బందితో కలసి ముద్దాయిలను గురువారం ఉదయం 10.45 గంటలకు భీమడోలు జంక్షన్ వద్ద నలుగురిని అరెస్టు చేశారు. ముద్దాయిలు వ్యసనాలకు బానిసలై సులువుగా డబ్బులను సంపాదించేందుకు ఒక పోలిస్ యూనిఫాంను కుట్టించుకుని, నకిలీ పోలీసుల అవతారం ఎత్తినట్లు విచారణలో తెలినట్లుగా పోలీసులు తెలిపారు.

- తరువాయి 2లో..

# ఆక్వా సాగులో నూతన సాంకేతిక పరిజ్ఞానం

– వినియోగంపై అవగాహన పెంచుకోవాలి : జేసి రాహుల్ కుమార్




**భీమవరం,మేజర్ న్యూస్:** బుధవారం రాత్రి కలెక్టరేట్ పి.జీ.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో మత్స్యశాఖపై సంబంధిత శాఖాధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వా సాగులో రైతులు అనుసరిస్తున్న సాంకేతిక పద్ధతులు, వినియోగిస్తున్న నూతన యంత్రాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆక్వా ఎక్స్చేంజ్, కౌంట్ 366 సంస్థలు ఉపయోగిస్తున్న అధునాతన పరికరాలు అయిన పవర్ మాన్, స్టార్టర్స్ , ఆక్వా బోర్డ్స్ వాటి నిర్వహణ గురించి ఆసంస్థ ప్రతినిధులు జాయింట్ కలెక్టరుకు, మత్స్యశాఖ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మత్స్యశాఖ అధికారులు ఆయా పరికరాలు వాడుతున్న రైతుల వివరాలు సేకరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. అంతేకాకుండా బయోఫ్లాక్ పద్ధతిలో నర్సరీల ఏర్పాటు చేసుకొని రొయ్యలు సాగు చేస్తున్న రైతుల గురించి వారి ప్రొడక్టివిటీ తెలుసు కోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వాడుతున్న యంత్రాల గురించి వివరాలు సేకరించాలన్నారు. యంత్ర పరికరాల వాడటం వల్ల విద్యుత్ ఆదాపై జిల్లాలో పది మంది రైతులు మీద పరిశీలన చేసి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

జిల్లాలో ఆక్వాసాగు విస్తీర్ణం 1,33,037 ఎకరాలుకు గాను 50,732 ఎకరాలు మాత్రమే ప్రభుత్వం ద్వారా రిజిస్టర్ అవడం, మిగిలిన సుమారు 80,000 ఎకరాలను మత్స్యశాఖ అధికారులు రిజిస్టర్ చేయించాలని ఆదేశించారు. ఆక్వారైతులువారి యొక్క చెరువులకు లైసెన్స్ తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో జిల్లామత్స్యశాఖ అధికారి ఆర్.వి.ఎస్. ప్రసాద్,మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఎల్.ఎన్ .డి.రాజు, సిహెచ్. వెంకటేశ్వరరావు, మత్స్య శాఖ అభివృద్ధి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ టెక్నీషియన్-ఎయిర్ కండిషనర్ కోర్సులో యువతకు ఉచిత శిక్షణ

**ఏలూరు,మేజర్న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి.యల్.టి. సి సహాయ సంచాలకులు ఎస్.ఉగాది రవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాశ్ యోజన క్రింద 'ఫీల్డ్ టెక్నీషియన్-ఎయిర్ కండిషనర్' కోర్సులో 3 నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 10వతరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. ఈ నెల11 చివరి తేదీ వివరాలకు: 9493482414 నెంబర్లను సంప్రదించగలరని ఉగాది రవి తెలిపారు.

## సామాజిక విప్లవకారుల జయంతులను జయప్రదం చేయాలి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** సామాజిక విప్లవకారులు బాబు జగజీవన్ రామ్ జయంతి ఏప్రిల్ 5న మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఈ నెల 11న,14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని బీసీ సబ్ ప్లాన్ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక జిల్లా కమిటీ నిర్ణయించింది. బీసీ నాయకులు కార్యకర్తలు చేతి వృత్తిదారులు సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు,కో-కన్వీనర్ ఆగోల్ల కృష్ణారావు కోరారు.సామాజిక విప్లవకారుల జయంతి కార్యక్రమాలు ఉదయం 10 గంటలకు ఆర్ఆర్ పేటలోని పోరాట వేదిక జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి

– 25 మంది చేనేత కార్మికులకు సోలార్ యూనిట్లు పంపిణీ



**రామచంద్రపురం,మేజర్న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి,సంక్షేమంకోసం అమలు చేస్తున్న స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా మంజూరైన సోలార్ యూనిట్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పంపిణీ చేశారు. ఆదివారపుపేటలోని శ్రీ శివ బాలయోగి మహారాజ్ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం గురువారం జరిగింది. చేనేత కార్మికులకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తుందని, ఈ స్కీం ద్వారా ఇప్పటికే జాకాడ మోటర్లు, మిషన్లు మంత్రి సుభాష్గారిచే గతంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. సోలార్ యూనిట్లు పంపిణీ ద్వారా విద్యుత్ అంతరాయం ఉన్న సమయంలో కూడా నేత పని చేసుకునేందుకు అవకాశం ఉంటుందని వాసంశెట్టి సత్యం వెల్లడించారు. నేత కార్మికులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలు చేస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధికారులు, కూటమి నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## భావనారాయణస్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం సర్పవరంలోని శ్రీ భావనారాయణస్వామి దేవస్థానాన్ని గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీతో కలిసి దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు.

భావనారాయణస్వామి దేవస్థానం యొక్క చరిత్ర, విశిష్టతను ఈ సందర్భంగా పండితులు జిల్లా కలెక్టర్కు వివరిం చారు. అనంతరం సర్పవరం ఏపీఐఐసీ భూములు అనుకుని ఉన్న దేవస్థానం భూములను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.. రెవెన్యూ, సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు, కాకినాడ రూరల్ మండలం తహసిల్దార్ ఎస్.ఎల్.ఎన్.కుమారి, భావనారా యణస్వామి దేవస్థానం ఈవో ఎం.లక్ష్మీనారా యణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచలోహ విగ్రహాలను బహూకరించిన కాకర్ల దంపతులు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** రామారావుపేట శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో ఉన్న శ్రీ సీతా రామాలయానికి కాకర్ల శివశంకరరావు, విజయకుమారి దంపతులు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను బహూకరించారు.

ఈ విగ్రహాలకు రెండు రోజులపాటు శాస్త్రోక్తంగా సంప్రోక్షణ చేసి ఆలయ ంలో ఉంచుతామని ఆలయ ప్రధాన అర్చకులు మోగంటి నాగ బోగేశ్వర శర్మ, రాంబాబు శర్మ, సదాశివ చార్యులు, రాయ ప్రోలు శ్రీనివాస్ శర్మ తదితర వేద పండితులు విగ్రహాలకు సంప్రో క్షణ నిర్వహించి విగ్రహాలను అందిం చిన దంపతులకు వేద ఆశీర్వ చనం అందిం చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణా ధికా రి బాదం శ్రీనివాస రాఘవేంద్రరావు దగ్గరుండి పర్యవేక్షణ చేశారు.

## తిరుపతి - పళని ఆర్టీసీ బస్సు ప్రారంభించిన డిప్యూటీ సిఎం

మొదటిపేజి తరువాయి

కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆశీస్సులతో తిరుపతి- పళని మధ్య రెండు లగ్జరీ బస్సులతో సర్వీసులు ప్రారంభించాం. తిరుపతి నుంచి పళనికి, పళని నుంచి తిరుపతికి ఒకే సమయంలో ఈ రెండు బస్సులు మొదలవుతాయి. 505 కిలోమీటర్ల ఈ ప్రయాణం దాదాపు 11 గంటలపాటు సాగుతుంది. తిరుపతి నుంచి రాత్రి 8 గంటల సమయంలో మొదలైన బస్సు చిత్తూరు, క్రిష్ణగిరి, ధర్మపురి మీదుగా ఉదయం 7 గంటల సమయంలో పళని చేరుకుంటుంది. అలాగే పళని నుంచి రాత్రి 8 గంటల సమయంలో మొదలైన బస్సు తిరుపతికి ఉదయం 7 గంటల సమయంలో చేరుకుంటుంది. పెద్దలకు రూ.680, చిన్నపిల్లలకు రూ.380గా టికెట్ ధరలు నిర్ణయించారు. ఇది కలియుగ దైవం వెంకన్న భక్తులకు, అలాగే మురగన్ ఆరాధించే భక్తులకు అనుసంధానంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ ,తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు,మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నెల్లూరు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం లేస్కు పూర్వవైభం

మొదటిపేజి తరువాయి

నేడు క్షీణించడం జరిగిందన్నారు. నరసాపురం లేసుద్వారా పూర్వవైభవం తెచ్చేలక్ష్యంతో జిల్లా యంత్రాంగం పనిచేస్తుంద న్నారు.ఆధునిక కాలంలో హ్యాండీక్రాఫ్ట్ కళాఖండాలపై ప్రజలకు మక్కువ పెరుగుతుందని, అలాగే లేస్ ఉత్పత్తులకు కూడా మంచి రోజులు వస్తాయన్నారు.

లేసు ఉత్పత్తుల్లో నాణ్యత,కలర్ కాంబినేషన్, నిత్యవసర ఉత్పత్తులపై దృష్టి సారించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు,డిఆర్డిఏ పిడి ఎమ్మెస్ఎస్ వేణుగోపాల్,లేస్పార్క్ మేనేజర్ కుసుమ కుమారి, తదితరులు ఉన్నారు.

## నలుగురు నకిలీ పోలీసు ముఠా సభ్యుల అరెస్టు

మొదటిపేజి తరువాయి

స్వాదీనపర్చుకున్న సొత్తు :-1) ఏపీ 07 సీఎల్ 6252 మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ ఏపీ పోలీస్ లోగోతో కూడిన యూనిఫాం షర్టు, నలుపు రంగు హెడ్ కానిస్టేబుల్ విజిల్ గార్డు. పోలీస్ యూనిఫాం ఫ్యాంటు. ఎస్ అక్షరంతో కూడిన బకిల్ గల నలుపు రంగు పోలీస్ వెబ్ బెల్ట్,ఒక లాఠీ ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.- **దర్యాప్తు బృందం** – యు.జె.విల్సన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, భీమడోలు.టి.సుదీర్. సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ద్వారకాతిరుమల ఎస్.శ్రీనివాస్, హెచ్సి 1781, భీమడోలు పీఎస్ ఎస్.కె.బాజీ, హెచ్సి 555, భీమడోలు, ఎమ్.వెంకటేశ్వరరావు,పీసీ 2378,ద్వారకాతిరుమల, వి.జె.ప్ర కాష్ బాబు,హెూంగార్డ్, 800,ద్వారకాతిరుమల కేసు దార్యాప్తులో పాల్గొన్నట్టు వివరించారు.

# తప్పిన పెను ప్రమాదం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక బిఆర్ ఎంవి హైస్కూల్ ప్రక్కన దిపాటి రమేష్ ఇంటిలో హెచ్.పీ గ్యాస్ సిలిండర్ అడుగు భాగంలో రంధ్రం ఉండడంతో గ్యాస్ లీక్ అవ్వడాన్ని గమనిం చిన యజమాని ఫైర్ స్టేషన్కి ఫోన్ చేశారు. వెంటనే ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని సిలిండర్ను ఇంట్లోంచి రిక్షా పై కాలువ వద్దకు తీసుకువెళ్లారు.దీంతో పెను ప్రమాదం తప్పింది.

# రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత





**– ఎమ్మెల్యే బడేటి చంటి,మేయర్ నూర్జహాన్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అగ్రతాంబూలం ఇస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. అభివృద్ధికి బాటలు వేసేక్రమంలో రహదారుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏలూరులో శాంతినగర్ నుండి సెయింట్ ఆన్స్ కాలేజ్ వరకూ 22,23,24 డివిజన్‌ల పరిధిలో 4కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్డు నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ శంకుస్థాపన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గత వైసిపి పాలకుల నిర్లక్ష్యం కారణంగా పాడైపోయిన రహదారుల పునర్నిర్మాణంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని తెలిపారు. ప్రాధాన్యతాక్రమంలో రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. దీనికి అవసరమైన కోట్లాది రూపాయల నిధులను విడుదల చేయడంతో రహదారుల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేయగలిగామన్నారు. నగర మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించిన ఎమ్మెల్యే బడేటి చంటి సారధ్యంలో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు.

తొలుత ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ నూర్జహాన్ పెదబాబులకు అత్మీయ స్వాగతం లభించింది. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ పప్పు ఉమామహేశ్వ రరావు,కార్పొరేషన్ కమిషనర్ ఎ.భానుప్రతాప్,కో–ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, చోడే వెంకటరత్నం,కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, నాయకులు వందనాల శ్రీనివాస్,ఆర్నేపల్లి తిరుపతి,గూడవల్లి వాసు, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు,నే కతినేడి భాస్కరరావు, అట్లూరి రామకృష్ణ, అన్నపనేని రవికుమార్, కడియాల విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా పెన్షన్లు మంజూరు

**– అధైర్యపడొద్దని ఎమ్మెల్యే బడేటి చంటి భరోసా**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అర్హతే ప్రామాణికంగా సామాజిక పెన్షన్ల మంజూరుకు చర్యలు చేట్టినట్లు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ విషయంలో అర్హులెవ్వరూ అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజావినతులందించేందుకు వచ్చిన వారికి కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి వారి సమస్యలను సావధానంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలతో ప్రగతిబాటలు వేస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టిసారించడం జరిగిందన్న ఆయన రానున్న కాలంలో ఆయా సమస్యలకు నూరుశాతం శాశ్వత పరిష్కారాలు చూపడమే ధ్యేయంగా పారదర్శక విధానాలతో పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిరంజీవి, త్రిపర్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

**– ఎస్టీ,ఎస్సీ బీసీ వర్గాలు అదనపు ప్రయోజనాన్ని పొందాలి**



**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :** మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గేదెల వంపు హౌసింగ్ కాలనీని గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 10, 2024 నాటికి ఇళ్ల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్న ఎస్సీ, బీసీ వర్గాలకు రూ.50 వేలు, ఎస్టి లకు రూ.75 వేలు అదనంగా ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, ఆయా మొత్తాలను వినియోగించుకుని ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు.

ఈ సందర్భంలో కాలనీవాసులు రోడ్లు, డ్రైన్లు లేక ఇబ్బంది పడుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సీసీ రోడ్స్, డ్రైన్ల నిర్మాణాలకు ప్రతిపాదనలను పంపడం జరిగిందని, త్వరలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో ఆర్డీవో దాసిరాజు, జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారి జి పిచ్చయ్య, తహసిల్దార్ కే రాజా కిషోర్, ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాణి, తదితరులు ఉన్నారు.

## కిడ్నీ బాధితుడికి ఎమ్మెల్యే 'బొలిశెట్టి' ఆర్థిక సహాయం



పెంటపాడు,మేజర్‌న్యూస్ : కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పెంటపాడు కోనకారుపేట చెందిన చెప్పుల శ్రీనివాస్‌కు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ రూ.1ఒక లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులుతో పాటు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పుల్ల బాబి,కొనకళ్ళ హరనాథ్,తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా కేసు నిందితుడికి రూ.1లక్ష75వేలు జరిమానా



**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా చింతలపూడి స్టేషన్ పరిధిలోపలు పాత నాటు సారాయి కేసులలో నిందితుడు అయిన రాఘవాపురం గ్రామానికి చెందిన ఇంజుమూడి రాంబాబు అనే అతడిని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహసిల్దార్ ముందు గతంలో బైండ్ ఓవర్ బాండ్ చేశారు. అయితే అతడు ఆబాండ్‌ను ఉల్లంఘించి నందుకు, కొత్తగా నాటు సారా కేసులో నిందితుడుగా పట్టుబడినచో బైండ్ ఓవర్ బాండ్‌ను ఉల్లంఘించి నందుకు అతనికి జరిమానా రూ.1లక్ష 75వేలు చెల్లించవలసిదిగా మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీస్ జారీ చేశారు.

### విలేకరిపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**ముదినేపల్లి ప్రెస్ క్లబ్ నిరసన ర్యాలీ**





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** కైకలూరుకు చెందిన న్యూస్ రైట్ దినపత్రిక ఎడిటర్ కూరేళ్ళ కిశోర్ పై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలంటూ ముదినేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరుజిల్లా ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు వి విజయ కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ నాగరాజు మాట్లాడుతూ మార్చి 27న మీడియా కవరేజ్ కోసం భుజబలపట్నం వెళ్ళిన న్యూస్ రైట్ ఎడిటర్ కూరెళ్ల కిషోర్‌పై నాయకులు మూకుమ్మడిగా దాడికి పాల్పడి విచక్షణారహితంగా గాయపరిచిన నాయకులపై కేసు నమోదు చేసి బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విలేకరులపై దాడులకు పాల్పడకుండ ,వారికి భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనలు అమలు పరచాలని కోరారు. పురవీధుల్లో ర్యాలీగా వెళ్లి తాహసిల్దార్ కార్యాలయంలో డీటీ పవన్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జి చంద్రశేఖర్ , పరిసే నందేశ్వరరావు , భుజంగం ,ఎన్.శివ, వీర్రాజు , బొర్రా శివరాజు , బొర్రా శ్రీనివాసరావు , టి సంపత్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

# ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రస్తుత వేసవిలో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) చెప్పారు. స్థానిక జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డిసిఎంఎస్) ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గురువారం ఉదయం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికల దృష్ట్యా బయట ప్రాంతాలలో తిరిగే ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఉపయోగార్థం ఎన్నో సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు త్రాగునీరు, మజ్జిగ ఉచితంగా అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. నగరం ప్రధాన సెంటర్లో ప్రజలు ఎక్కువగా సంచరించే నరసింహారావుపేట ప్రాంతంలో డిసిఎంఎస్ సేవాభావంతో చలివేంద్రం ఏర్పాటుచేసినందుకు డిసిఎంఎస్ అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. నగరం నకు వివిధ పనుల మీద వచ్చే ప్రజలు స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకారశాఖాధికారి ఏ.శ్రీనివాస్, ఏలూరు నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్. పెదబాబు, ఆర్నేపల్లి తిరుపతిరావు, డిసిఎంఎస్ అధికారులు, సిబ్బంది ప్రభృతులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి రుణ పథకాన్ని ఉపయోగించుకోవాలి





**– బీసీ,ఎస్సీ,ఎస్టీ,కాపు,ఓసీలకు ఎమ్మెల్యే బడేటి,మేయర్ నూర్జహాన్ హితవు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** బీసీ,ఎస్సీ,ఎస్టీ,కాపు,ఓసీలు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ అందిస్తున్న సబ్సిడీ రుణాలకు సంబంధించి రెండు రోజులు స్థానిక ఏఎస్ఆర్ స్టేడియం సమీపంలోఉన్న షాదిఖానాలో జరుగుతున్నాయి.మొదటిరోజు గురువారం జరిగిన ఇంటర్వ్యూ కార్యక్రమానికి శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,మేయర్ నూర్జహాన్ పెదబాబు వెళ్లిపరిశీలించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహకారిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులందరినీ కోరారు.కూటమి ప్రభుత్వం ఏదైతే మాటిచ్చిందో పేద,బడుగు,బలహీన వర్గాల వారికి అండగా ఉంటామని అన్న మాట ప్రకారం పేదవారికి ఒక్కొక్క సంక్షేమ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసుకుంటూ వస్తుందన్నారు.3 స్లాబులుగా సబ్సిడీ రుణాలను ప్రవేశపెట్టి2 లక్షల రూపాయల నుండి 5 లక్షలు రూపాయలు వరకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వీటిలో 75 వేల రూపాయలు నుండి 2లక్షల రూపాయల వరకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుం దన్నారు. లబ్దిదారులు కేవలం సబ్సిడీ కోసమే రుణం పొందకుండా స్వయంగా వ్యాపారాలను పెట్టి ఆవ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాల న్నారు.కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం లక్ష 25 వేల మందికి సబ్సిడీ రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఇప్పుడు కొంతమందికి రాక పోయినప్పటికీ ప్రతి సంవత్సరం ఈ పథకం అమల్లో ఉంటుంది కాబట్టి ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ 50 డివిజన్ల పరిధిలో మార్చి 31 తారీకు లోపు 5847 మంది ఆన్లైన్ చేశారన్నారు. వీరిలో 407 మంది ఈ రుణాన్ని పొందగలుగుతారన్నారు. వీరికి 4 కోట్ల 50 లక్షల రూపాయలు సబ్సిడీ రూపేనా ఇవ్వనున్నామ మనీ వారు తెలిపారు.

## కార్పొరేషన్ రుణాల గురించి సర్టిఫికెట్లు పరిశీలన

**ఎంపీడీఓ పద్మావతిదేవి సారథ్యం**





**భీమడోలు, మేజర్‌న్యూస్:** చంద్రన్న స్వయం ఉపాధి సోపానం బీసీ,ఈ-బీసీ, కాపు కార్పొరేషన్‌తో సహా పలు కార్పొరేషన్ల రాయితీ రుణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ భీమడోలులో జరిగింది.గురువారం స్థానికమండల పరిషత్ కార్యాలయంలో 11గ్రామాలకు చెందిన 809 మంది దరఖాస్తు దారులకు ఎంపీడీవో పద్మావతిదేవి నేతృత్వంలో సచివాలయ సిబ్బంది, పలు శాఖల అధికారులు దరఖాస్తుదారుల సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈసందర్భంగా ఎంపీడీఓ పద్మావతిదేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ ఇచ్చిన పలు కార్పొరేషన్ రుణాలకు మండలంలోని 13 పంచాయతీల నుంచి 1,608 మంది దరఖాస్తులు చేసుకోగా మార్చి28వ తేదీన భీమడోలు, అంబరుపేట గ్రామాల దరఖాస్తుదారులు 800 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించగా,11 గ్రామాలకు చెందిన 809 దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన దరఖాస్తుదారులకు ఇబ్బందులు తలెత్తకుండా టెంట్లు వేసి, మంచి నీరు సౌకర్యం కల్పించినట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ సుందరీ, ఏవో నాగరాజకుమారి, సచివాలయ సిబ్బంది, పలువురు బ్యాంకర్లు పాల్గొన్నారు.

## వైసిపి ఐటీ విభాగం జిల్లా కన్వీనర్ సుమన్‌కు మాతృ వియోగం



**నర్సాపురం, మేజర్‌న్యూస్:** వైసిపి ఐటీ విభాగం జిల్లా కన్వీనర్ బుడితి సుమన్ మాతృ మూర్తి, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ బుడితి ప్రమీల బుధ వారం మృతి చెందారు. ఈమె భర్త తహసీల్దార్. ఆమె 20 వ వార్డు కౌన్సిలర్ గాకూడా గతంలో పనిచేసారు. ప్రమీల మృతదేహాన్ని పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు సందర్శించి నివాళు లర్పించారు.మాజీ శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజు,ఛైర్పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ, టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, వైస్సార్సీపీ కౌన్సిలర్స్ నాయకులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# రికార్డ్ స్థాయి అభివృద్ధి చేసి చూపిస్తాం

**24 హత్యలు ఎక్కడ జరిగాయో 'కొట్టు' నిరూపించాలి**
**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** నియోజకవర్గంనీ రికార్డ్ స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెం జగన్నాధపురం మాధవరం అప్పారావుపేట, మెట్ట ఉప్పరగూడెం, ఉప్పరగూడెం తదితర గ్రామాల్లో ఇటీవల నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు,బీటి రోడ్ల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గం రోడ్ల నిర్మాణంతో పాటు చెరువులు, క్రికెట్ స్టేడియం ఏర్పాటు, గతంలో నిలిచిపోయిన భవనాల పునర్నిర్మాణ పనులను చేస్తూ ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తున్నామన్నారు. మాజీ శాసనసభ్యులు కొట్టు సత్యనారాయణ ఏదో జరిగిపోతుందంటూ అవాస్తవాలుచెబుతూ, రోజుకో ప్రెస్ మీట్ నిర్వహిస్తూ బొంకడమే పనిగా పెట్టుకున్నారన్నారు. తాను ఏం చేస్తున్నాను, అభివృద్ధి విషయంలో ఎలా ఉంటున్నాను,అవినీతి చేస్తున్నానో లేదో అందరికి తెలుసు అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 24 మర్డర్లు ఎక్కడ జరిగాయో వివరించాల్సిన బాధ్యత కొట్టు సత్యనారాయణ పై ఉందని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ నియోజకవర్గంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకా రంతో భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని, ఎక్కడ ఏ పని జరగాలన్న ప్రజల సహకారం కోరుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముందుకు సాగుతున్న తీరు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, పెంటపాడు మండలం అధ్యక్షుడు పుల్లా బాబి సర్పంచులు ముప్పిడి సూర్యకుమారి, ఉండ్రాజవరపు చంద్రిక, మద్దుకూరి గంగాభవాని, ఆరుగొలను శ్రీనివాస్, దండే కనక బాబు, టిడిపి నాయకులు వాడపల్లి వెంకట సుబ్బరాజు, నీటి సంఘం అధ్యక్షుడు గంధం ఏడుకొండలు, అడ్డగర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సక్షమ్ సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీటి చలివేంద్రం




**భీమడోలు,మేజర్‌న్యూస్:** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమలకు భీమడోలు– ద్వారకా తిరుమల రహదారిపై ప్రయాణం చేసే యాత్రికుల సౌకర్యార్థం పోలసానిపల్లి కేంద్రంగా మంచినీరు ,మజ్జిగ అందజేసేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దాతల కృషి అభినందనీయమని, సర్పంచ్ రహీమా బేగం హసేన తెలిపారు. అఖిల భారత స్థాయిలో దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సక్షమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పోలసాని పల్లిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ దీనిని ప్రారంభించారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా రాష్ట్రీయ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు ,వాహనదా రులతో పాటు ప్రఖ్యాత పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమలకు పాదయాత్రన వెళ్ళే యాత్రికులకు సైతం దాహార్తి తీరుతుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు భీమడోలు రామకృష్ణ, యు పెద్దిరాజు, కనుమూరి బాపిరాజు, పారిశ్రామికవేత్త షేక్ హసేన, చలివేంద్రం నిర్వాహకులు,సక్షమ్ సభ్యులు. ఉండ్రు బెంజిమెన్, జ్యోతి శ్రీ పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థుల హవా



**కైకలూరు, మేజర్ న్యూస్ :** శ్రీ చైతన్య విద్యాలయ సంస్థలు నిర్వహించిన బిఎస్ రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ పేరిట నిర్వహించిన జోనల్ వైడ్ పోటీలలో 11 బ్రాంచీల విద్యార్థుల పోటీ పడగా గేమ్స్ అండ్ ఈవెంట్స్ 16 కేటగిరీల్లో 60 బహుమతులకు గాను కైకలూరు శ్రీ చైతన్య విద్యార్థులు మొదటి బహుమతులు -9 రెండవ బహుమతులు -4 మూడో బహుమతులు -2 మొత్తం 15 బహుమతులు సాధించి, ఓవరాల్ చాంపియన్ గా నిలిచింది.. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏజిఎం ఎస్ పార్థసారధి ,ఏలూరు రీజినల్ ఇన్చార్జ్ సిహెచ్ ఉదయభాస్కర్, ఏలూరు జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ డి సురేంద్ర, పాఠశాల ఏవో పి దానయ్య, పాఠశాల డి నరేష్ కుమార్, పాఠశాల సి ఇన్చార్జి జి యేసు బాబు, పాఠశాల ప్రైమరీ ఇన్చార్జ్ స్వర్ణలత ,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న విప్ నాయకర్



**మొగల్తూరు, మేజర్‌న్యూస్ :**మండలంలోని కె.పి పాలెం నార్త్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మావుళ్ళమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. గురువారం జరిగినఈ కార్యక్రమం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏటా మూడు పంటలు పండించేలా రైతులను సమాయత్తం చేయాలి






**- వ్యవసాయ వ్యర్థాలతో ప్రతీ నియోజకవర్గంలోనూ బయో గ్యాస్ ప్లాంట్లు**

**- రైతుల సమస్యలు తెలుసుకునేందుకు ప్రతీ శుక్రవారం 'ఫోన్ ఇన్ 'కార్యక్రమం**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కనీస మద్దతు ధర కోరుకునే స్థాయి నుండి తాను పండించిన పంటకు ధరను డిమాండ్ చేసే స్థాయికి జిల్లాలోని ప్రతీ రైతును తీసుకువెళ్లేలా వ్యవసాయాధికారులందరూ పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక గోదావరి సమావేశపు హాలులో జిల్లాలో వ్యవసాయ, అనుబంధరంగాలలో జిల్లాను రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిపేందుకు తీసుకోవలసిన చర్యలపై వ్యవసాయాధికారులు, రైతులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఆహారాన్ని అందించే రైతే రాజని, అటువంటి రైతుని ఒక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్ది తాను పండించిన పంటకు ధరను డిమాండ్ చేసి, మార్కెట్ ను శాసించే స్థాయికి ప్రతీ రైతును తీసుకువెళ్లే ధ్యేయంతో జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదన్నారు. జిల్లాలో భూసారం అన్ని రకాల పంటలకు ఎంతో అనుకూలమైనది, ఈ భూములలో నాణ్యమైన ఉత్పత్తులు పండుతాయన్నారు. ఏడాదికి మూడు పంటలు వేసేవిధంగా, సమగ్ర వ్యవసాయ విధానం ద్వారా సాగు విస్తీర్ణం,ఉత్పత్తి, ఉత్పాదకత ను పెంచేలా రైతులను సమాయత్తం చేస్తామన్నారు. రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వ్యవసాయాధికారులు, వ్యవసాయ శాస్త్రజ్ఞులతో ప్రతీ శుక్రవారం 'ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషాను ఆదేశించారు.సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, మార్కెఫెడ్,ఏపి సీడ్స్,ఏపి ఆగ్రోస్ జిల్లా మేనేజర్లు గుప్త,అనిత,హరీష్ రాజ్,వ్యవసాయ శాఖ శాస్త్రజ్ఞులు,అసిస్టెంట్ డైరెక్టలు, మండల వ్యవయసాయాధికారులు, రైతులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే కూటమి లక్ష్యం

**- శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్**



**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ప్రజా వేదిక లక్ష్యమని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. బుధవారం చింతలపూడి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఏర్పాటు చేసి మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని, పరిష్కరించే విధంగా అధికారులతో కలిసి నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలు సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి ఇచ్చిన గడువులోగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని,ప్రతి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్‌తో పాటు తాసిల్దార్ ఎంపీడీవో మండల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ద్వారా పెద్ద ఎత్తున పని దినాల కల్పన





**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :** మొగల్తూరు మండలం వారతిప్ప మురుగు కాలువ నందు ఉపాధి హామీ కూలీల ద్వారా జరుగుచున్న కిక్కిస తొలగింపు పనులను గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మస్టర్ రిజిస్టర్లు పరిశీలించి ఎంతమంది హాజరవుతున్నారు, ఎన్ని రోజులు పని కల్పించారు. ఎన్ని గంటలకి పనికి హాజరవుతున్నారు. తదితర వివరాలను తెలుసుకొని హాజరును స్వయంగా పిలిచి పనికి వచ్చిన వారి హాజరుని నిర్ధారణ చేసుకున్నారు. ఈ సందర్భంలో కొందరు కూలీలు మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేవని,వయస్సు కారణంగా వ్యవసాయపనులుకూడా చేయలేకపోతున్నామని ఉపాధి హామీ పనులు కల్పించడం వలన మాకు పని దొరుకుతుందని చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ వద్ద ఆనందాన్ని వ్యక్తపరిచారు. వారతిప్ప డ్రైన్ కిక్కస తొలగింపు పనుల నిమిత్తం 537 పని దినాలను కల్పించడం జరిగిందన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా పని ప్రదేశాలలో ఓఆర్ఎస్ తోపాటు అవసరమైన మందులను సిద్ధంగా ఉంచాలన్నారు. త్రాగునీరు, మజ్జిగ అందించేందుకు ఏర్పాటు చేయాలన్నారు. పని కోరిన వారికి తప్పకుండా పనిని కల్పించాలని డ్వామా అధికారులను ఆదేశించారు. వారతిప్ప వాడకం నీటి చెరువు నందు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నామని కొంతమంది ఉపాధి హామీ కూలీలు కలెక్టర్ తెలియజేయగా పరిశీలించి వెళ్తానని బదులిచ్చారు. అనంతరం వారతిప్ప వాడకం నీటి చెరువును స్వయంగా పరిశీలించి ఎంపీడీవోతో మాట్లాడారు. వంతుల వారి విధానం వలన నేటి నుండే నీటిని నింపడం జరుగుచున్నదని, వాడకం నీటికి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఈ సందర్భంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ డా.కేసిహెచ్ అప్పారావు, మొగల్తూరు తహాసిల్దార్ కె.రాజ్ కిషోర్, ఎంపీడీవో సిహెచ్ త్రిశూల పాణి, డ్వామా అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# కోటపాడులో రేషన్ డీలర్ పై కేసు నమోదు



**చాట్రాయి,మేజర్‌న్యూస్ :** నూజివీడు నియోజకవర్గంలోని చాట్రాయి మండలం కోటపాడు గ్రామంలో ఉన్న రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన నూజివీడు పిడిఎస్ డిటి వెంకటేశ్వరరావు విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు. ఈ తనిఖీలలో 4 టన్నుల 762 కేజీలు రేషన్ బియ్యాన్ని , పేదలకు సబ్సిడీపై పంపిణీ చేసే చక్కెర 228 ప్యాకెట్లు బ్లాక్ మార్కెట్లో అమ్మినట్లు గుర్తించారు. రేషన్ డీలర్ పై (6)ఎ,7(1) కేసు నమోదు చేశారు.

# రైల్వే డీఎంను కలిసిన రైల్వే సభ్యులు

**- అభివృద్ధి పనులపై కోరం,జక్కంపూడి,కొమ్మన,గాదిరాజు భేటీ**



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని అభివృద్ధి పనులపై విజయవాడ సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర పటేల్ ను జెడ్ ఆర్‌యుసి సి మెంబర్ కోరం రామ్మూర్తి , డిఆర్ యు సి సి మెంబర్ జక్కంపూడి కుమార్, ఉండి రైల్వే యూజర్ కొమ్మన నాగబాబు, గాదిరాజు వెంకటేశ్వరరాజు తదితరులు కలిసి రైల్వే అభివృద్ధి పనులపై చర్చించి నట్లు జక్కంపూడి కుమార్ మీడియాకు వెల్లడించారు. రైల్వే సమస్యలను డిఎం దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ప్రయాణికులకు అందుబాటులో ఉండే నర్సాపూర్- వైజాగ్ ట్రైన్ ను రెగ్యులర్ చేయాలని, అలాగే వీక్లీ ఒకసారి నడిచే నర్సాపూర్-బెంగుళూరు స్పెషల్ ట్రైన్ ను డైలీ నడిచే విధంగా రెగ్యులర్ చేయాలని కోరడంతో పాటుగా వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ , బెంగుళూరులకు ప్రత్యేక రైళ్లను నడపాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని రైల్వేస్టేషన్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నర్సాపూరు సరిపల్లి రోడ్డులో ఆర్ యు బి నిర్మించాలని అలాగే మిగతా అన్ని స్టేషన్ల గేట్లు వద్ద అవసరమైన చోట ఆర్ యు బి మరియు ఆర్ ఓ బి లను వెంటనే నిర్మించాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన మరియు జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనులకు రైల్వే సిబ్బందిని అభినందించారు. అలాగే వందే భారత్ ట్రైన్ ను చెన్నై టు భీమవరం నుండి నర్సాపూర్ వరకు పొడిగించేందుకు విశేషమైన కృషి చేసిన కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోటిపల్లి- నర్సాపూర్, నర్సాపూర్- మచిలీపట్నం రైల్వే సర్వే పనులపై ప్రత్యేకమైన దృష్టి పెట్టినందుకు కేంద్ర మంత్రి వర్మకు, రైల్వే కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కు డి ఎం నరేంద్ర పటేల్, బోర్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


## ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బత్తుల ప్రశాంతి భర్త సుభాష్‌బాబు అను నాకు గల ఏలూరు శనివారపుపేట గవరవరంలోని ఆర్.ఎస్.40/2లో ఫ్లాట్ నెం.58 దాఖల చ.గ300లకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పడిపోయినవి. నెంబర్ 5226/1995 దస్తావేజు, లింకు దస్తావేజు నెం.5226/1984 జిరాక్స్ నిమిత్తం నేను భీమడోలు జంక్షన్‌లో జిరాక్స్ తీయించుకుని భీమడోలు మూడు గుళ్ల సెంటర్‌వద్దకు వచ్చేసరికి మార్గం మధ్యలో పడిపోయినవి కావున దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరని కోరుకుంటున్నాను.

బత్తుల ప్రశాంతి కుమారి
భర్త సుభాష్‌బాబు,రాజుల వీధి
భీమడోలు,సెల్ : 8686860032.

# పకడ్బందీగా శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం





## – జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గౌతమి సమావేశ మందిరంలో గురువారం శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం నిర్వహణ పనులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం గోపాలపురం, పోలవరం, చింతలపూడి,కొవ్వూరు నాలుగు నియోజక వర్గాలలో 14 మండలాలు 158 గ్రామాల్లో 3.75 లక్షల జనాభాకు ఉపయోగపడే స్కీమ్ ను మండలాలు వారీగా ఆపరేషన్ మెయింటెన్స్ మీద జిల్లా కలెక్టరు సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని మెట్ట మండలాలలో ప్రజల దాహార్తిని తీరుస్తున్న శ్రీ సత్యసాయి త్రాగునీటి పథకం నిర్వహణను పకడ్బందీగా చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని. త్రాగునీటి పథకాలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులలో ఆర్ డబ్ల్యు ఎస్ ,శ్రీ సత్యసాయి త్రాగునీటి నీటి పైపు లైన్లు వివరాలను ముందుగానే సంబంధిత రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లకు తెలియజేయాలని, రోడ్ల నిర్మాణ సమయంలో పైపులైన్లు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్తు సిఇవో కె.భీమారావు, ఆర్డబ్ల్యూయస్ యస్ఇ జి.త్రినాథ్ బాబు,నీటిపారుదల శాఖ యస్ఇ పి.నాగార్జున రావు,జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, ట్రాన్స్ కో యస్ఇ సాల్మన్ రాజు,ఆర్ అండ్ బి శాఖ ఇఇ వై.వి.యస్.కిషోర్ బాబు, ప్రభృతులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో మెరుగైన వసతులు

**– విద్యార్థులు బాగా చదువుకుని అభివృద్ధిలోకి రావాలి**



**మొగల్తూరు,మేజర్ న్యూస్:** మొగ ల్తూరు మండలం ముత్యాలపల్లి బిసి బాలికల వసతి గృహం, ఎస్.బి.ఎం జిల్లా పరిషత్ హై స్కూల్‌లను గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తనిఖీ చేసి వసతి గృహం నందు చేపట్టి పూర్తిచేసిన పనులను పరిశీలిం చారు. ఇంకా పెండింగ్ పనులు ఉంటే చేయించాలని నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లోరింగ్ పనులను, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పనులను, పైప్ లైన్ ల లీకేజ్ పనులను పూర్తి చేయడం జరిగిందని హౌసింగ్ పీడీ జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం వసతి గృహం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల్లో అన్ని పనులను పూర్తి చేసామని, బాగా చదువుకోని విద్యలో రాణించాలని సూచించారు. అనంతరం వసతి గృహాన్ని ఆనుకుని ఉన్న ఎస్ బి ఎం జడ్పీ హై స్కూల్ ను పరిశీలించి, తొమ్మిదవ తరగతి విద్యార్థులతో కొద్ది సమయం ముచ్చటించారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఎనిమిదో తరగతి నుండి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పదో తరగతి చదివే నాటికి మెరుగైన రీతిలో ఉంటారన్నారు. చదువుతోపాటు కెరియర్‌ను ఎలా మలుచుకోవాలి,పదవ తరగతి తర్వాత ఏ కోర్సులు చదివితే ఏఏ అవకాశాలు ఉంటాయి తదితర విషయాలను తరచూ పిల్లలకు తెలియ జేయాలన్నారు.

ఈ సందర్భంలో నరసాపురం ఆర్టీవో దాసిరాజు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, మొగల్తూరు తహాసిల్దార్ కే.రాజ్ కిషోర్,ఎంపీడీవో సిహెచ్.త్రిశూల పాణి, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి జి.గణపతిరావు,హెచ్‌డబ్ల్యుఓసి హెచ్.రామ కళ్యాణి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రామరాజు, సర్పంచ్ అడ్డాల సూరిబాబు,ఎంపీటీసీ తిరుమణి స్వామి, తదితరులు ఉన్నారు.

# వసతి గృహం విద్యార్థులకు మరింత శ్రద్ధగా విద్య

**– అందించేందుకు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్**



**నరసాపురం,మేజర్ న్యూస్:** గురువారం నరసాపురం మండలం వలందల రేవు హెూలీల్యాండ్ సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ నందు డైనింగ్ ప్రదేశాన్ని, వసతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ చక్కగా చదువుకోవాలని, ధైర్యంగా ఉండాలని సూచించారు. మీకు ఏ ఇబ్బంది ఉన్న నరసాపురం ఆర్టీవోకు, జిల్లా కలెక్టర్ లకు తెలియజేయాలన్నారు. నెలకు ఒకసారి వసతి గృహాన్ని తనిఖీ చేయాలని ఆర్టీవో కు సూచించారు. వసతి గృహం సూపరింటెండెంట్‌తో మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించి ప్రయోజనం చేయాలని, ఇబ్బంది లేకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారిఆర్.రాజేష్, ప్రాజెక్ట్ అధికారి పి.మమత, డిప్యూటీ తహసిల్దార్ ఎన్ ఎస్ ఎస్ వి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# నేడు, రేపు చంద్రన్న స్వయం ఉపాధి ఇంటర్వ్యూలు



నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్: చంద్రన్న స్వయం ఉపాధి సోపానం ద్వారా యూనిట్లు నెలకొల్పుకుని ప్రభుత్వం నుండి రుణ సబ్సిడీ పొందగోరు వారికి శుక్ర, శనివారాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణంరాజు తెలిపారు. బిసి, కాపు, ఈ బీసీ కులాలకు చెంది ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. అధికారులతో పాటు సంబంధిత బ్యాంకు సిబ్బంది ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. నాలుగవ తేదీ చిట్టవరం, మల్లవరం, మల్లవరం లంక, కొత్త నవరాసపురం, పాత నవరాసపురం, గొంది,సరిపల్లి లిఖితపూడి, లక్ష్మనేశ్వరం, పెదలంక,సార్వ, కొప్పర్రు,కే బేతపూడి లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు జరుగుతాయి అన్నారు. ఐదవ తేదీ వైఎస్ పాలెం, పీఎం లంక, తూర్పు తాళ్ళు,చామకూరి పాలెం, ఎల్ బి చర్ల, పసలదీవి, వేములదీవి ఈస్ట్,వేములదీవి వెస్ట్ బియ్యపు తిప్ప, దర్బరేవు, రాజు గారి తోట, సీతారాంపురం సౌత్, సీతారాంపురం నార్త్,రు స్తుంబాద గ్రామాలకు చెందిన వారికి ఇంటర్వ్యూలు జరుగుతాయి అన్నారు. దరఖాస్తు చేసిన లబ్ధిదారులు సంబంధిత పత్రాలతో పాటు సకాలంలో హాజరు కావలసిందిగా ఎంపీడీవో రామకృష్ణంరాజు తెలిపారు.

## వైసీపీ నేత 'ఇమ్మడి' కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వాసు బాబు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** వైఎస్‌ఆర్సిపి నాయకుడు ఇమ్మడి నాగేశ్వరరావు (నాగు) తండ్రి నారాయణ రావు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు గురువారం ఉదయం ఆయన ప్రగాఢ సానుభూతి అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ క్రమంలో పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, రుద్ర శివాజీ,రుద్ర శివాజీ, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు,అచ్యుత్ యేసు, ఇమ్మడి శ్రీనివాస్, మానుకొండ సుబ్బారావు, ఉన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి-ఎంపీడీవో వై రామకృష్ణ



**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్:**వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రధాన కూడళ్ళు, సెంటర్‌లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలని ఎంపీడీవో వై రామకృష్ణ, సర్పంచ్ అల్లు సుశీల అన్నారు. పెయ్యేరు ఆటోనగర్ నందు గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు డి శేషుబాబు, జె బాబురాజేంద్రప్రసాద్ ,మాట్లాడుతూ చలివేంద్రాల నిర్వహణకు తగు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి జి.రమేష్, వైస్ సర్పంచ్ దివి సతీష్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేగవంతంగా మొగల్తూరు శివారులోని డంపింగ్ తరలింపు పనులు



**మొగల్తూరు,మేజర్ న్యూస్:** మొగల్తూరు పంచాయతీ శివారు నల్లావారి తోట (హైవే పక్కన) ఉన్న డంపింగ్ తరలింపు ఎౕ న ు ల న ు గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. ఈ సందర్భంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ఉన్నారు. ఇటీవల ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పేషీ అధికారులు నిర్వహించిన గ్రామసభలో డంపింగ్ యార్డ్ ఆనుకుని ఉన్న రైతులు డంపింగ్ వలన నీరు పెద్ద ఎత్తున కలుషితం అవుతుందని, పంటలకు కూడా ఇబ్బంది తలెత్తుతుందని అధికారులకు దృష్టికి తీసుకు రాగా, డంపింగ్ తరలించేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా వెంటనే వాహనాలు ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 400 మెట్రిక్ టన్నుల చెత్తను టిప్పర్ల ద్వారా నరసాపురం డంపింగ్ యార్డ్ తరలించి కంపోస్టుగా మార్పు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తరలింపు పనులను వేగవంతం చేయాలని డిపిఓను ఆదేశించారు. అనంతరం అక్కడే ఉన్న సీడ్ ఫామ్‌ను సందర్శించి రొయ్యల సీడును స్వయంగా పరిశీలించారు. – డంపింగ్ యార్డ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ –నరసాపురం డంపింగ్ యార్డ్‌లో చెత్తను మిషనరీ ద్వారా కంపోస్ట్‌గా తయారు చేసే యూనిట్ పరిశీలించి రోజుకి ఎన్ని టన్నుల చెత్తను కంపోస్ట్‌గా మారుస్తున్నారు, నిరంతర ప్రక్రియ జరుగుతుందా తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. హెూటల్స్, కళ్యాణ మండపాలు నుండి పెద్ద మొత్తంలో వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేస్తే గాని సేకరించవద్దని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ ఈ సందర్భంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డిపిఓ అరుణశ్రీ,మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య, తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలలో భాగస్వాములు కావాలి

– జిల్లా కలెక్టర్ నాగరాణి ఎమ్మెల్యే, ఆరిమిల్లి రాధాకృష్ణ



తణుకు,మేజర్ న్యూస్ : నియోజవర్గాల వారి అభివృద్ధి ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం తణుకు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ – 2047 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ముఖ్యంగా మన జిల్లా వ్యవసాయ ఆధారిత పంటలపై ఆధారపడి ఉందని, జిల్లాలో వరి సాగు 4.25 లక్షల ఎకరాల్లో చేపట్టడం జరిగిందని, దీని ద్వారా 15 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందన్నారు.

దీనిలో 10 లక్షల మెట్రిక్ టన్నులను ధాన్యం సేకరణ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.మన జిల్లాలో 16శాతం మాత్రమే పరిశ్రమల భాగస్వామ్యం ఉందని,పరిశ్రమల రంగాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వరితోపాటు అంతర పంటలను వేసుకోవడం,ఉద్యానవన పంటల సాగును హితోదికంగా పెంచుకోవడం చేయాలని సూచించారు. తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర ఏ 2047 లక్ష్య సాధనలో భాగంగా ప్రజలు ఆర్థిక అభివృద్ధికి చురుకైన సహకారులుగా,ప్రత్యక్ష లబ్ధిదారులుగా ఉండేలా చూసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'జీరో పావర్టీ పి 4 ను రూపొందించిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, నియోజవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్, తణుకు మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ కె వెంకట కృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ చదువుతో స్థిరమైన ఉపాధి పొందాలి

– శాసనసభ ఉపసభాపతి రఘురామ,జిల్లా కలెక్టర్ నాగరాణి



ఉండి, మేజర్ న్యూస్: ఐటిఐ కోర్సుల్లో విద్యను అభ్యసించి స్థిరమైన ఉపాధిని పొందాలని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి,ఉండి నియోజకవర్గం శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణం రాజు విద్యార్థులకు దిశా నిర్దేశించేశారు. గురువారం భీమవరం ఐటిఐ నందు ఇండస్ట్రియల్ మేనేజ్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో (ఐఎంసి) ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఐటిఐ క్వాలిఫికేషన్‌తో ఉద్యోగాలు పొందిన వారు వెంటనే మానేయకుండా కొంతకాలం స్థిరంగా పనిచేయాలని సూచించారు. తద్వారా అనుభవం, జీవితంలో ఎదగడానికి స్థిరత్వం లభిస్తాయన్నారు. ఉద్యోగమే కాకుండా, సొంతంగా వ్యాపారవేత్తగా కూడా స్థిరపడవచ్చు అని సూచించారు. ఏసీ మెకానిజం, సెల్ ఫోన్ రిపేర్స్, ఎలక్ట్రికల్ వర్క్స్ వంటి వాటికి విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. త్వరలో నియోజకవర్గ మొత్తం వాటర్ ట్రీట్మెంట్ ప్లాన్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని వాటిలో పనిచేయడానికి ఫిట్టర్ కోర్స్ చదివినవారు అవసరం ఉన్నారు. వారి ఊరికి పది కిలోమీటర్ల లోపలనే ఉద్యోగాన్ని ఇచ్చే బాధ్యత నాది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎం.సి చైర్మన్ సామంతపూడి బాలకృష్ణం రాజు, ఐటిఐ ప్రిన్సిపాల్ వేగ్నేశ్న శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగవలసిన జడ్‌పి సమావేశాలు వాయిదా

ఏలూరు, మేజర్ న్యూస్ : ఈనెల 4వ తేదీన శుక్రవారం జరగవలసిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ 1 నుండి 7 వరకు గల స్థాయి సంఘ సమావేశాలు, సర్వసభ్య సమావేశం అనివార్య కారణముల వలన వాయిదా వేయడమైనదని జెడ్పి సిఇఓ కె. భీమేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు సమావేశములు జరుగు తేది తెలియజేయబడు తుందన్నారు.

నేడు కొప్పాక,భోగాపురం సబ్ స్టేషన్ల పరిధిలో

## విద్యుత్ నిలుపుదల

భోగాపురం,మేజర్‌న్యూస్ : ఈ నెల 4 వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 33కెవి వట్లూరు సబ్ స్టేషన్ నుండి జానంపేట సబ్‌స్టేషన్ కు వచ్చు 33 కెవి లైన్ నందు చెట్లు నరుకుటకు గాను ఎల్‌సి తీసుకొనుచున్నారు.

అందువలన కొప్పాక ,భోగాపురం సబ్ స్టేషన్ల పరిధిలోని అంకన్నగూడెం,కొప్పాక, పెదకడిమి, అమ్మపాలెం,భోగాపురం గ్రామాలకు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు కరెంటు నిలుపుదల చేయబడును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెవిఎం అంబేద్కర్ తెలిపారు.

# 'త్రివిధ'లో జూనియర్ ఇంటర్ ప్రారంభం

– చైర్మన్ సభ్యులని శ్రీనివాస్ వెల్లడి



నూజివీడు,మేజర్ న్యూస్ : నూజివీడు పట్టణంలో ఈ విద్యా సంవత్సరం (2025–26) నుంచి త్రివిధ హైస్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో త్రివిధ జూనియర్ కాలేజీని ప్రారంభిస్తున్నట్లు త్రివిధ విద్యాసంస్థల చైర్మన్ సబ్బినేని శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ నూజివీడు ప్రాంత విద్యార్థులకు ఐఐటి, జేఈఈ పోటి పరీక్షల్లో ముందుండేలా పటిష్టమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. నూజివీడు పరిసర ప్రాంతాల విద్యార్థులందరూ ఐఐటి లో సీటు సాధించాలనే తపనతో విజయవాడ నగరానికి వెళ్లి అక్కడి కళాశాలలకు లక్షలాది రూపాయలను ఫీజులు రూపంలో చెల్లిస్తున్నారన్నారు. నూజివీడు ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఐఐటీలో సీట్లు సాధించేలా విద్యను అందించడమే తమ కళాశాల లక్ష్యమన్నారు. ఇంటర్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇంటర్లో అన్ని గ్రూపులు ఏర్పాటు చేయటానికి అనుమతులు వచ్చినప్పటికీ ప్రస్తుతం ఎంపీసీ గ్రూపు మాత్రమే ప్రారంభిస్తున్నామన్నారు.

ఏప్రిల్ నాలుగో తేదీ నుంచి త్రివిధ జూనియర్ కాలేజ్‌లో అడ్మిషన్లను ప్రారంభిస్తున్నామని, నూజివీడు ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సబ్బినేని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. కెమిస్ట్రీ లెక్చరర్ నౌడు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యాసంస్థ నిర్వహణలో 18 ఏళ్ల అనుభవం ఉన్న త్రివిధ హైస్కూల్ యాజమాన్యం త్రివిధ జూనియర్ కాలేజీని ఈ ఏడాది నుంచి ప్రారంభించడం అభినందనీయమన్నారు.

## స్వయం ఉపాధి సోపానం దరఖాస్తుల పరిశీలన



పెదవేగి,మేజర్ న్యూస్: పెదవేగి మండలం లక్ష్మీపురం మార్కెట్ యార్డ్ ఆవరణలో స్వయం ఉపాధి సోపానంలో రాయితీ రుణాలకోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన గురువారం నిర్వహించారు. బీసీ, ఈబీసీ, రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కార్పోరేషన్లద్వారా రాయితీ పథకాలను అందించడానికి ప్రభుత్వం దరఖాస్తును ఆహ్వానించింది. పెదవేగి మండలంలో 24 రెవెన్యూ గ్రామాల్లో బీసీ, ఈబీసీ, కాపు కార్పోరేషన్లద్వారా మొత్తం యూనిట్లు 151 కేటాయించగా, 1125 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో బీసీ కార్పోరేషన్ ద్వారా 110, కాపు కార్పోరేషన్ద్వారా 28, ఈబీసీ కోటాలో 3 మొత్తం 151 యూనిట్లు మంజూరుకు అవకాశం ఉంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధృవీకరణ పత్రాలను పరిశీలించామని అర్హులైన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి, లబ్దిదారులను ఎంపిక చేసి, యూనిట్లను మంజూరు చేస్తామని ఎంపీడీవో వి.శ్రీనివాస్ తెలిపారు. 1125 మంది దరఖాస్తు దారుల్లో 957మంది అభ్యర్థులు ధృవీకరణ పత్రాల పరిశీలనకు వచ్చారని ఆయన చెప్పారు. దరఖాస్తుల పరిశీలనలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి వి.సత్యనారాయణ, ఈవోపీఆర్డీ పరీఫ్, జూనియర్ అసిస్టెంట్ ఆలీ, కార్యదర్శులు కృష్ణంరాజు, పరప్రసాద్, సాయికృష్ణ, విజయ్, బాజీ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అంబుల వెంకట నారాయణ



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రముఖ న్యాయవాది అంబుల వెంకటనారాయణను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయన నియామకం పట్ల పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## ఏపిలో 5,840 మెగావాట్ల సామర్థ్యంతో 8 సూపర్ క్రిటికల్ యూనిట్లు

– ఎంపీ పుట్టా మహేష్‌కు కేంద్ర మంత్రి సమాధానం



ఢిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్: విద్యుత్ ఉత్పత్తి అనధికారిత కార్యకలాపం కాబట్టి విద్యుత్ కేంద్రాల ప్రమోటర్లు తగిన సాంకేతికతలను స్వతంత్రంగా ఎంపిక చేసుకోవచ్చని అయితే మినిస్ట్రీ ఆఫ్ పవర్ పాత సబ్–క్రిటికల్ యూనిట్లకు బదులుగా అధిక సామర్థ్యం గల సూపర్ క్రిటికల్, అల్ట్రా సూపర్ క్రిటికల్ యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ తెలిపారు. 2025 మార్చి 28 నాటికి భారతదేశంలో 98 సూపర్ క్రిటికల్ యూనిట్లు (68,070 మెగావాట్లు),8 అల్ట్రా సూపర్ క్రిటికల్ యూనిట్లు (5,560 మెగావాట్లు) ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో 5,840 మెగా సామర్థ్యంతో 8 సూపర్ క్రిటికల్ యూనిట్లు ఉన్నాయని కేంద్రమంత్రి బదులిచ్చారు. గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో థర్మల్ పవర్ ప్లాంట్ల ఇంధన సామర్థ్యాన్ని, ఉత్పత్తిని పెంచడానికి తీసుకున్న చర్యలపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ గురువారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 11.2 గిగావాట్లు ఉన్నాయని,ఈకార్యక్రమం ద్వారా 7.73 మిలియన్ టన్నుల ఆయిల్ సమానమైన ఇంధన పొదుపు సాధించబడిందని, ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో 0.146 మిలియన్ టన్నులు ఉన్నాయని కేంద్రమంత్రి తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కోకో రైతుల సమస్యలు

– మంత్రి అచ్చెన్నాయుడుని కోరిన కోకో రైతుల సంఘం నాయకులు



**అమరావతి/ఏలూరు,మేజర్‌న్యూస్ :** కోకో రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం తీసుకువెళ్ళింది. గురువారం అమరావతి వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానశాఖా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సమక్షంలో కోకో గింజలు కొనుగోలు, ధరల సమస్యలపై చర్చలు జరిగాయి. ఆంధ్ర ప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు అచ్చెం నాయుడుకు వినతిపత్రం అందజేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్రఉద్యా నశాఖ ఉన్నతాధికారులు సంయుక్త సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పానుగంటి అచ్యుతరామయ్య, బొళ్ళ వెంకట సుబ్బారావు,కోనేరు సతీష్ బాబు, గుది బండి వీరారెడ్డి,జాస్తి కాశీ బాబు, డి.నరేష్, కొప్పిశెట్టి ఆనంద వెంకటప్రసాద్, ఉప్పల కాశీ తదితరులు మాట్లాడారు.అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కోకో గింజలు కొనుగోలు చేయాలని, అన్ సీజన్ గింజలు వెంటనే కొనుగోలు చేసి కోకో రైతులను ఆదుకోవాలని కోరారు.

కోకో తోటలు కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీలు మాత్రం తమ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తూ కోకో రైతులను మోసం చేస్తున్నాయని కోకో రైతుల సంఘం నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈనెల 7వ తేదీ లోపు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో ఈ గింజలకు ధర ఇచ్చేలా, అన్ సీజన్ గింజలు కొనుగోలు కొనుగోలు చేసేలా కంపెనీలు తమ నిర్ణయాన్ని చెప్పాలని మంత్రి ఆదేశించారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వమే తగు నిర్ణయం తీసుకుంటుందని, కోకో రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపాలి





ఆయన కుటుంబానికి న్యాయం చేయాలి

**టి.నర్సాపురంలో క్రైస్తవ సంఘాల శాంతి ర్యాలీ, మానవహారం**

**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** క్రైస్తవ మత ప్రబోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని, ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ గురువారం మండలంలోని క్రైస్తవ సంఘాల నాయకులు, విశ్వాసులు శాంతి ర్యాలీ,ప్రదర్శన నిర్వహించారు. గురువారం మండలకేంద్రమైన టి.నరసాపురం హైస్కూల్ వద్ద నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి ప్రార్థన లు నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ ర్యాలీ ప్రదర్శన ను ఉద్దేశించి పాస్టర్లు బి.అనిల్ కుమార్, కె. నిరీక్షణరావు, పి.ఏసుపాదం, డి.సామ్యుల్ రాజు పలువురు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆయన మృతిపై క్రైస్తవులను అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఆయన మృతికి కారణాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలన్నారు. క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. సమాజ క్షేమం కోసం క్రైస్తవులు నిత్యం ప్రార్థిస్తారని అటువంటి వారిపై దాడులు చెయ్యడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు బి. బెసలేలు, సిహెచ్ హోషేయ, ఆర్ మోషే, బి. రమేష్, వై పాల్ చిన్నారావు, నవజీన్ పాల్, బి. కిషోర్, ప్రేమ్ కుమార్, ప్రసన్నకుమార్, శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.100 కోట్ల వ్యయంతో గ్రామాల్లో సోలార్ విద్యుత్ యూనిట్లకు ఏర్పాట్లు

ఎమ్మెల్యే చింతమనేని



**పెదవేగి,మేజర్‌న్యూస్:** ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని, అందులో భాగంగానే దెందులూరు నియోజక వర్గ పరిధిలో సుమారు రూ.100 కోట్ల రూపాయలతో 14 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా గ్రామాల్లో సోలార్ పవర్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం దెందులూరు నియోజకవర్గం పరిధిలోని రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు, సర్వేయర్ల బృందాలతో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పేద ఎస్సీ ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ అందించే దిశగా ముందుకు వెళు తుందని, వీటిలో భాగంగా ప్రతి ఇంటిని కూడా ఒక యూనిట్ గా భావించి దెందులూరు నియోజకవర్గం పరిధిలోని 14వేల ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందించే విధంగా ఆయా గ్రామాల్లోనే సోలార్ పవర్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ఇందుకోసం దెందులూరు నియోజకవర్గ పరిధిలోని దెందులూరు, పెదవేగి, పెదపాడు సహా ఏలూరు రూరల్ మండలం ప్రాంతాల్లోని ఎస్సీ ఎస్టీలకు వారి గ్రామాల్లోనే సోలార్ పవర్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టామని, ఆయా గ్రామాల యూనిట్ల మొత్తాన్ని కలిపి నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీలకు అవసరమైన 14 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా రూపకల్పన చేస్తున్నామని, ఇందుకోసం దాదాపు 100 కోట్ల రూపాయలు ప్రభుత్వం వెచ్చించి సోలార్ పవర్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయబోతుందని తెలిపారు. వీటికోసం ఆయా గ్రామాల్లో ఈ సోలార్ పవర్ ప్రాజెక్టును ఏర్పాట్లు కోసం తగిన స్థల సేకరణ చేయవలసిందిగా రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఇటువంటి బృహత్తర ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లడంలో విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు, సర్వేయర్ల బృందాలు కూడా పూర్తి సమన్వయంతో వ్యవహరించి సత్వరమే తగిన స్థల సేకరణ పై నివేదికలు అందించాలని కోరినట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఇ కె. ఎం అంబేద్కర్, దెందులూరు ఎమ్మార్వో సుమతి, పెదపాడు ఎమ్మార్వో కృష్ణ జ్యోతి, ఏలూరు రూరల్ ఎంఆర్ఓ శ్రీనివాసరావు, పెదవేగి ఎమ్మార్వో భ్రమరాంబ సహా పలువురు ఎంపీడీవోలు, మండల సర్వేయర్ల తో పాటు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భూ రీసర్వేకు రైతులు సహకరించాలి

**తహసిల్దార్ సాయిబాబు విజ్ఞప్తి**



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** ఈనెల 4వ తేదీ నుండి ఏపుగుంట పంచాయితీ గుర్వాయిగుడెం గ్రామంలో జరిగే భూ రీసర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ టి సత్యసాయిబాబా విజ్ఞప్తి చేశారు.గురువారంగుర్వాయిగూడెంలో గ్రామంలో అధికారులు ,రైతులతో కలిసి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ సర్వే బృందం ముం దుగా గ్రామ సరిహద్దు సర్వే చేస్తారని, అనంతరం రైతులకు సంబంధించిన పొలాలను సర్వే చేస్తారని తెలిపారు. సర్వే సమ యంలో రైతులు తమ పొలం బృందానికి చూపించాలన్నారు. భూ సమస్యలు ఉంటే సర్వే బృందానికి గాని, తమకు గానీ తెలియచే యాలన్నారు.ఈకార్యక్రమంలో డి.టి. స్రవంతి, సర్వేయర్ వెంకటరమణ,వీఆర్వో అద్దంకి ఆనందరావు ,రైతులు పాల్గొన్నారు.

## త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

**విస్తరణాధికారి జె.ఎం.రత్నకుమార్**





**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో క్రాష్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం గురువారం జరిగింది.మండల విస్తరణ అధికారి జె.ఎం. రత్నకుమార్ మాట్లాడుతూ వేసవికాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని 22 పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అలాగే ప్రతి పంచాయతీ కార్యదర్శి వేసవికాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా తగిన ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. ఏవైనా మోటార్లు మరమ్మతులు కి వస్తే వెంటనే చేయించి వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. ఎస్ డబ్ల్యూ ఎం షెడ్ల నిర్వహణ, పన్నులు ,నాన్ -టాక్సెస్,ఐ వి ఆర్ ఎస్ కాల్స్, స్వర్ణ పంచాయతీలు, ఓడిఎఫ్ ప్లస్ పంచాయితీలు పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, వర్క్ ఇన్స్పెక్టర్ పూర్ణ చంద్ర రావు, డి పి ఆర్ సి శ్యామలరావు, ఎం ఆర్ సి ప్రభుదాస్, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## 9 నెలల్లో 90 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేసిన మంత్రి 'నిమ్మల'



పాలకొల్లు,మేజర్ న్యూస్: నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వ 9 నెల పాలనలో 90 విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల ను మంత్రి రామానాయుడు మంజూరు చేయించారని, దీర్ఘకాలికంగా వేధిస్తున్న విద్యుత్ బాధలు తీరబోతున్నాయని పోడూరు మండల మాజీ ఎంపీపీ దాసరి రత్న రాజు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో విద్యుత్ సమస్యలను పట్టించుకున్న నాధుడే లేడని ఆరోపి ంచారు. పోడూరు మండలం జున్నూరు గ్రామ నరసరాజు నగర్ 6 లక్షలతో 63 కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ను కుటమి నాయ కులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నరాజు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంతో పాటు జున్నూరు గ్రామ అభివృద్ధికి మంత్రి రామానాయుడు చేస్తున్న కృషికి గ్రామస్తులంతా రుణపడి ఉంటారని తెలిపారు. దీర్ఘకాలికంగా నరసరాజు నగర్ ప్రాంతం లోవోల్టేజ్ సమస్యతో ఆ ప్రాంతవాసులు అవస్థలు అనుభవిస్తు న్నారని, గత ప్రభుత్వ ఐదేళ్ల పట్టించుకున్న నాయకుడు లేడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిరికి గోపాలకృష్ణ దేవళ్ల ప్రసాద్ దేవల కోటి మోహన్ సత్యనారాయణ గుబ్బల శ్రీరామ్ జడ్డు సూర్యారావు ఎలకల శ్రీనివాస తదితర కూటమి నాయకులు స్థానికులు పాల్గొన్నారు.